ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 10-1-2025 సమయం. 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో వ్యాపార సంస్థలకు ప్రపంచంలోనే మెరుగైన వసతుల సౌలభ్యాన్ని అందిస్తున్నామని, పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పారిశ్రామిక వేత్తలకు పిలుపునిచ్చారు.

2. వైకుంఠ ఏకాదశి సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల్లోని పుణ్యక్షేత్రాల్లో భక్తుల సందోహం నెలకొంది . ఉత్తరద్వారం నుంచి భగవంతుడిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు.

3. సంక్రాంతి పండుగ సందర్భంగా సొంతూళ్ళకు వెళ్ళే ప్రయాణికుల కోసం తెలంగాణ ఆర్టీసీ నేటి నుంచి 6 వేల 432 ప్రత్యేక బస్సులను నడుపుతోంది.

4. సూర్యాపేట జిల్లాలో ఈ ఉదయం ఖమ్మం- హైదరాబాద్ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి చెందారు.

**CM-CII:**

రాష్ట్రంలో వ్యాపార సంస్థలకు ప్రపంచంలోనే మెరుగైన వసతుల సౌలభ్యాన్ని అందిస్తున్న నేపథ్యంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని ముఖ్యమంత్రి A రేవంత్ రెడ్డి పారిశ్రామిక వేత్తలకు పిలుపునిచ్చారు. హైదరాబాద్ లోని భారత పరిశ్రమల సమాఖ్య - CII గ్రీన్ బిజినెస్ కేంద్రంలో ఈ రోజు జరిగిన జాతీయ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న ముఖ్యమంత్రి పారిశ్రామిక పెట్టుబడుల కోసం రాష్ట్రంలో అందిస్తున్న సదుపాయాలను , ప్రభుత్వం ఈ దిశగా చేపడుతున్న చర్యలనూ వివరించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందాలని , మార్కెట్లు స్వేచ్ఛగా పనిచేయాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. హైదరాబాద్ లో ప్రతిపాదించిన నాలుగో నగరం -ఫ్యూచర్ సిటీ అని చెబుతూ , ఇది న్యూయర్క్ , లండన్, టోక్యో, సియోల్, దుబాయ్ లాంటి నగరాలతో పోటీ పడుతుందన్నారు. ఈ ఫ్యూచర్ సిటీ సేవా రంగానికే పరిమితమై కాలుష్య రహిత సిటీగా ఉంటుందన్నారు. ఇందుకోసం RTC లోకి కొత్తగా 3 వేల 2 వందల విద్యుత్ బస్సులను అందుబాటులోకి తెస్తున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు. ప్రకృతి విపత్తులు , వరదలు లేని నగరంగా హైదరాబాద్ ను సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. మూసీ పునరుజ్జీవనంతో 55 కిలో మీటర్ల మేర మంచినీరు ప్రవహించేలా చర్యలు తీసుకుంటున్నట్లూ , 2050 నాటి తాగు నీటి అవసరాలకు కూడా కార్యాచరణ చేబడుతున్నట్లు చెప్పారు.

(MSL)

**కలెక్టర్ల సమావేశం:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ మధ్యాహ్నం హైదరాబాద్ లో జిల్లా కలెక్టర్లతో సమావేశం నిర్వహించనున్నారు. రాష్ట్ర సచివాలయంలో నిర్వహించే ఈ సమావేశంలో రైతు భరోసా , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా , ఇందిరమ్మ ఇళ్ళు , అదనపు రేషన్ కార్డుల జారీ వంటి అంశాలపై చర్చించనున్నారు. సంబందిత శాఖల మంత్రులతో పాటు , ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు , కార్యదర్శులు, ఇతర సీనియర్ అధికారులు , వివిధ జిల్లాల కలెక్టర్లు , అదనపు కలెక్టర్లు హాజరు కానున్నారు. ఈనెల 26 తర్వాత ఈ పధకాలు అమలు కానున్న నేపధ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది.

(MSL)

**హైడ్రా కూల్చివేతలు**

హైదరబాద్ మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని నెక్నాంపూర్ చెరువులో అక్రమంగా వెలిసిన నిర్మాణాలను హైడ్రా కూల్చి వేస్తోంది. పోలీసు ల భారీ బందోబస్తు నడుమ అక్రమ కట్టడాలను హైడ్రా అధికారులు నేలమట్టం చేస్తున్నారు.

( పిటిసి, రంగారెడ్డి జిల్లా)

**యాదాద్రి-విప్ అయిలయ్య**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రభుత్వ విప్ , ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఈ ఉదయం ఇందిరమ్మ ఇల్లు నమూనా నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం మండలంలోని రాళ్ల జనగాం , దాతర్ పల్లి , మైలార్ గూడెం , చిన్న కందుకూరు ,

చొల్లేరు, మాసాయిపేట, గ్రామాలలో సిసి రోడ్ పనులకు , వంగపల్లిలో పిఎసిఎస్ గోదాం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

(పీ టీ సీ యాదాద్రి భువనగిరి)

**వైకుంఠ ఏకాదశి**

వైకుంఠ ఏకాదశి సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల్లోని పుణ్యక్షేత్రాల వద్ద భక్తుల కోలాహలం నెలకొంది. ఉత్తరద్వారం నుంచి భగవంతుడిని దర్శించుకునేందుకు భక్తులు ఈ తెల్లవారుజాము నుంచే బారులు తీరారు. ప్రముఖ దేవాలయాలకు భక్తులు భారీ సంఖ్యలో రావడంతో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ఉత్తర ద్వారం ద్వారా భద్రాద్రి రామయ్య భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం ఉత్సవ మూర్తులను మాడ వీధుల్లో ఊరేగించారు. రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు బలరాం నాయక్ పలువురు ఎమ్మెల్యేలు స్వామివారిని దర్శించుకున్నారు.

PTC, B.KGM

**ఏకాదశి- యాదాద్రి**

యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో లక్ష్మీ సమేత నరసింహుడు వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఐదు గంటల 28 నిమిషాలకు గరుడ వాహనం పైన భక్తులకు దర్శనం ఇచ్చారు. భువనగిరి పట్టణ శివారులోని స్వర్ణగిరి శ్రీ

వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో ఈనెల 19 వరకు ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనం కల్పిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.
పీటీసీ, యాదాద్రి భువనగిరి

**యాడ్-ఏకాదశి**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో వేకువ జామున ఉత్తర ద్వారం ద్వారా స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. పెద్ద సేవపై అధిరోహణ పూజ అనంతరం ప్రదక్షిణలు నిర్వహించారు. జగిత్యాల జల్లాలోని ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో స్వామివారికి పుష్ప వేదిక పై పూజలు నిర్వహించి వైకుంఠ ద్వారాన్ని తెరిచారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ లోని బాలాజీ దేవాలయం , చేవెళ్ల, జిల్లెలగూడ, తుర్కయంజాల్ లోని లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాలకు భక్తులు బారులు తీరారు. సంగారెడ్డి, నాగర్ కర్నూల్, జనగామ, మంచిర్యాల, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో వైష్ణవాలయాల్లో భక్తులు వైకుంఠ ద్వార దర్శనాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో చేసుకుంటున్నారు.
(పీటీసీ/సిరిసిల్ల/జగిత్యాల/సంగారెడ్డి, నాగర్‌కర్నూల్, జనగామ, మచిర్యాల , వరంగల్, హన్మకొండ)

**తిరుమల**

ఆంధ్రప్రదేశ్ లోని తిరుమల తిరుపతి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు వైభవంగా సాగుతున్నాయి. ఉదయం ప్రోటోకాల్ దర్శనంలో రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ , ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , మంత్రులు పొన్నం

ప్రభాకర్., రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ , హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, పలువురు ప్రజాప్రతినిధులు స్వామి వారిని దర్శించుకున్నారు. మరోవైపు రెండు రోజుల కిందట తొక్కిసలాట ఘటనలో గాయపడ్డ 52 మందికి టీటీడీ తిరుమలలో వైకుంఠద్వార దర్శనం కల్పించింది.

(పిటిసి/తిరుపతి)

**మెదక్ ఉపాధి హామీ**

మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలో ఈరోజు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం 15వ సామాజిక తనిఖీ నిర్వహించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా పలు గ్రామాల్లో జరిగిన పనులను తనిఖీ చేసిన ఏపీడీ రాంగచారి ప్రజా వేదికలో సమీక్షించారు.

(మెదక్ జిల్లా పి టి సి)

**ఆర్టీసీ-సంక్రాంతి**

సంక్రాంతి పండుగ సందర్భంగా సొంతూళ్ళకు వెళ్ళే ప్రయాణికుల కోసం తెలంగాణ ఆర్టీసీ 6 వేల 432 ప్రత్యేక బస్సులను నడుపుతుంది. నేటి నుంచి 12వ తేదీ వరకు ప్రత్యేక బస్సులను అందుబాటులోకి తెచ్చింది. పండుగకు వెళ్లి తిరుగుప్రయాణం చేసే వారి కోసం ఈ నెల 19 , 20 తేదీల్లోనూ ప్రత్యేక బస్సులను ఏర్పాట్లు చేసినట్టు ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు. ఎంజీబీఎస్ , జేబీఎస్, ఉప్పల్ క్రాస్‌రోడ్స్ ఆరాంఘర్, ఎల్బీనగర్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్‌బీ, బోయిన్‌పల్లి, గచ్చిబౌలి నుంచి ఈ ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు తెలిపారు. ప్రత్యేక బస్సులు మినహాయిస్తే రెగ్యులర్ గాప్రయాణించే బస్సుల్లో సాధారణ చార్జీలే అమల్లో

ఉంటాయన్నారు. మహిళలకు ఉచిత బస్సు రవాణా సదుపాయం కూడా  అమల్లో ఉంటుందని పేర్కొన్నారు.

(HYD -PTC)

**ఆజం జాహి  భూముల- సంతకాల సేకరణ**

వరంగల్ నగరంలోని ఆజం జాహీ మిల్లుకు సంబంధించిన కార్మిక భవన స్థల పరిరక్షణ కోసం అఖిలపక్షం ఆధ్వర్యంలో నేడు లక్ష సంతకాల సేకరణ ప్రారంభించారు. మిల్లుకు సంబంధించిన భూములను కబ్జా చేసి ఆ స్థలంలో నిర్మాణాలకు ప్రయత్నిస్తున్నారంటూ అఖిలపక్షం ఆధ్వర్యంలో గత కొంతకాలంగా ఆందోళన చేపట్టారు.

పిటిసి, వరంగల్

**సూర్యాపేట-రోడ్డు ప్రమాదం**

సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం ఐలాపురం గ్రామం వద్ద ఈ తెల్లవారుజామున ఖమ్మం- హైదరాబాద్ రోడ్డుపై జరిగిన ప్రమాదంలో నలుగురు మ్రుతి చెందగా , పలువురు గాయపడ్డారు. ఛత్తీస్ గడ్  నుంచి హైదరాబాద్ వస్తున్న ప్రైవేట్ బస్సు ఆగివున్న ఇసుక లారీని ఢీకొట్టింది. బస్సులో 32 మంది ప్రయాణిస్తున్నారు. వీరంతా హైదరాబాద్ వెళుతున్న వలుస కూలీలుగా గుర్తించారు. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.

(Suryapet /PTC)

**సంగారెడ్డి సోలార్ పవర్ ప్లాంట్లు**

సంగారెడ్డి జిల్లాలో అన్యాక్రాంతం అమవుతున్న ప్రభుత్వ భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేసి మహిళా సంఘాలకు స్వయం ఉపాధి కల్పించాలని సంగారెడ్డి కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు. జిల్లాలో 50 గ్రామ సంఘాల ద్వారా కనీసం 150 ఎకరాలలో మొదటి విడతగా మహిళా సంఘాలతో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చే యనున్నట్లు తెలిపారు. మహిళా సంఘాలు 10 శాతం నిధులు సమకూర్చుకుంటే, 90 శాతం రుణ సాయం అందుతుందన్నారు.

(పీటీసీ, సంగారెడ్డి)

**ఎనుమాముల -మార్కెట్ సెలవులు**

వారాంతం, సంక్రాంతి పండుగ నేపథ్యంలో రేపటి నుంచి వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ కు వరుసగా ఐదు రోజులపాటు సెలవులు ప్రకటించినట్టు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి పూలేపాక నిర్మల వెల్లడించారు. ఈనెల 15వ తేదీ వరకు రైతులు పంట తీసుకుని మార్కెట్ కు రావద్దని సూచించారు. తిరిగి 16వ తేదీ నుంచి మార్కెట్లో యధావిధిగా క్రయవిక్రయాలు జరగనున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు.

( వరంగల్ జిల్లా పి టి సి )

**సంగారెడ్డి-బెటాలియస్**

సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు కృషి చేయాలని 17వ బెటాలియన్ కమాండెంట్ టి. గంగారాం పేర్కొన్నారు. పోలీస్ కానిస్టేబుల్ నియామకంలో భాగంగా రాష్ట్ర ప్రత్యేక పోలీస్ విభాగంలో కానిస్టేబుల్ గా ఎంపికై 9

నెలలు శిక్షణ ముగించుకున్న  అభ్యర్థుల్లో 313 మంది సిరిసిల్ల   బెటాలి యన్ లో రిపోర్టు చేశారు. వారికి గంగారాం శుభాకాంక్షలు తెలి పారు.

(పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా)

**నాగర్ కర్నూల్-దరఖాస్తులు**

స్వచ్ఛంద సేవా సంస్థలు కేంద్రప్రభుత్వం అందించే పథకాల కోసం దరఖాస్తులు చేసుకొవాలని నాగర్ కర్నూల్ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి యం.ఫిరంగి తెలిపారు.  దరఖాస్తు దారులు ఆన్ లైన్ లో వివరాలు నమోదు చేసి ఫిబ్రవరి  15వ తేదీ వరకు పంపించాలని కోరారు.

(PTC, నాగర్‌కర్నూల్)

**యాదాద్రి-కర్నల్**

విద్యార్థులు తమ కలలను సాకారం చేసుకోవాలంటే కఠోర సాధన చేయాలని కర్నల్ అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మల రామారం మండలంలోని, రంగాపురం గ్రామంలోని హైదరాబాద్ డిఫెన్స్ కళాశాలలో నిన్న రాత్రి జరిగిన వీడ్కోలు సమా వేశంలో పాల్గొని మాట్లాడారు. విద్యా ర్థులు తమ బలహీనతలను తగ్గించు కోవాలని,  మత్తు పదార్థా లకు దూరంగా ఉండాలని సూచించారు.

(పీ టీ సీ యాదాద్రి భువనగిరి)